# ఆకలి చదువులు

మా నాయనమ్మ పెద్దకర్మకు మా వూరు వెళ్ళాను.

మా వూరు అంత పెద్దదీకాదు; అంత చిన్నదీకాదు. మధ్యతరహాకు చెందినది. భారతదేశంలో మా వూరులాంటి ఊళ్ళు కొన్ని వేల సంఖ్యలో వుంటాయి. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఉద్దేశ్యంలో ప్రభుత్వం తలపెట్టిన "పంచాయితీరాజ్" పాలనక్రిందే మా వూరున్నది. ప్రథమ పంచవర్ష ప్రణాళికకు ముందు మా వూరు ఎవరైనా వెళ్ళివుండి, పదిహేనేళ్ళ తర్వాత - అనగా తృతీయ పంచవర్ష ప్రణాళికానంతరం మళ్ళీ ఓసారి దయచేస్తే, మా వూళ్ళో ప్రణాళికా కృషి ఎంత భారీ ఎత్తున జరిగిందో ఇట్టే బోధపడుతుంది. వీధులు మారాయి;

వీధుల రంగులు మారాయి. పశువులు విశ్రాంతి తీసికోవ టానికి [illegible]లో గుడిసెలు వెలిశాయి. గుడిసెలు వుండేస్థలాలలో బంగాళా పెంకు మిద్దెలు లేచాయి; పెంకుటిళ్ళు వుండే చోట్ల డాబాలు, మేడలు సగర్వంగా తలలెత్తాయి. గొంగళి పురుగు రూపాలు మార్చుకున్నట్లు పందొమ్మిదవందల యాభై ఒకటిలో గ్రామానికంతా [illegible] ప్రత్యక్షంలాగా వున్న ఎలిమెంటరీస్కూలు మిడిల్ స్కూలుగా మారి, మరి మూడేళ్ళలో హైస్కూలైతే, ఆపైన అయిదేళ్ళకి హయ్యర్ సెకండరీ స్కూలుకోసం దరఖాస్తు పెట్టుకుంది. ఊరికి విద్యుద్దీపాలు వచ్చాయి. కిల్లీకొట్టువాళ్ళు కూడా కరెంటు పెట్టించారు. పంచాయతీ బోర్డువారు వీధులలో దీపాల తోరణాలను అమర్చి, రాత్రికి, పగటికీ పెండ్లిచేసి, కాపురం మూడుపువ్వులు, ఆరు కాయలుగా కొనసాగేట్టు చూస్తున్నారు. ఇప్పుడు మా ఊరి ప్రజలకు అపరాలు, కూరగాయలు దక్షిణగా యిచ్చుకొని నంబి ఆచార్యులచేత వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి లేదు. పది మాసాల బియ్యం యిచ్చి మంత్రసాని మంగమ్మచేత పురుడుపోయించుకోవాల్సిన దుర్గతిలేదు. పంచాయతీ సమితి వారి ప్రయత్నాన, ఊళ్ళో షావుకార్ల రాజకీయ నాయకుల సహాయాన— ఒక హెల్తు సెంటరు, మెటర్నిటీ హాస్పిటలు ఏర్పాటు చేయబడి, ఉచిత వైద్య సౌకర్యాలు వేసవికాలంలో మంచితీర్థంవలె లభిస్తున్నాయి. పంచాయితీవారు రేడియో, తగినన్ని స్పీకర్లు ముఖ్యమైన వీధుల మలుపులలో అమర్చి—

సంగీత, సాహిత్య, వినోద కార్యక్రమాలతో పాటు దేశంలోనూ, విదేశాలలోనూ ఏం జరుగుతుందో వినిపిస్తున్నారు. ఇలాంటి ప్రణాళికాబద్ధమైన మార్పులు ఎన్నో మా వూళ్ళో వచ్చాయి. దేశానికి గ్రామసౌభాగ్యం వెన్నెముకలాంటిదని వేరే చెప్పనక్కర్లేదు.

మధ్యాహ్నం పన్నెండుగంటలకు భోజనం ముగించి మా బాబాయిగారింటికి వెళ్ళాను, కొంచెంసేపు కునుకుపాట్లు నిద్రాదేవిని ఉపాసన చేద్దామని ఏదో పాత వారపత్రిక పుచ్చుకుని పరుపుమీద పొర్లుగింతలు పెట్టసాగాను. అనుకోకుండానే నిద్రాదేవి రెండు చేతులు బార్లాచాచి ఆహ్వానించింది. కనురెప్పలు బరువుగా చేతులు కలిపాయి. కాని కొన్ని నిముషాలలో కొంపతీసెనే!

కెవ్వుమని ఓ పిల్లవాడి కేక వినిపించింది. ఉలిక్కిపడి లేచాను.

ఆ పిల్లవాడి కేక, వెంటనే రాగంలోకి కరుణరస శ్రుతి అందుకుంది.

వెంటనే వీధిలోకి పరుగెత్తాను.

నలుగురు ప్రోగైనారు. ఒక తల్లి, తన మూడున్నరేళ్ళ కొడుకును చింత బరికెతో చావబాదుతూ ఎలిమెంటరీ స్కూలుకు తీసుకువెడుతున్నది. ఆ కుర్రవాడు గొంతు చిల్లులు పడేట్టు ఏడుస్తూ, ఎర్రటి కంకర రోడ్డుమీద దొర్లుతున్నాడు.

వీధుల రంగులు మారాయి. పశువులు విశ్రాంతి తీసికోవ మురికిగుంటలలో గుడిశెలు వెలిశాయి. గుడిశెలు వుండేస్థలాలలో బంగాళా పెంకు మేడ్డలు లేచాయి; పెంకుటిళ్ళు వుండే చోట్ల డాబాలు, మేడలు సగర్వంగా తలలెత్తాయి. గొంగళి పురుగు రూపాలు మార్చుకున్నట్లు పందొమ్మిదవందల యాభై ఒకటిలో గ్రామానికంతా ఆసువత్ర వృత్తంలాగావున్న ఎలిమెంటరీస్కూలు మిడిల్ స్కూలుగా మారి, మరి మూడేళ్ళలో హైస్కూలై, ఆపైన అయిదేళ్ళలో హయ్యర్ సెకండరీ స్కూలుకోసం దరఖాస్తు పెట్టుకుంది. ఊరికి విద్యుద్దీపాలు వచ్చాయి. కళ్ళికొట్టువాళ్ళు కూడా కరెంటు పెట్టించారు. పంచాయతీ బోర్డువారు వీధులలో దీపాల తోరణాలను అమర్చి, రాత్రికి, పగటికీ పెండ్లిచేసి, కాపురం మూడుపువ్వులు, ఆరు కాయలుగా కొనసాగేట్టు చూస్తున్నారు. ఇప్పుడు మా ఊరి ప్రజలకు అపరాలు, కూరగాయలు దక్షిణగా యిచ్చుకొని నంబి ఆచార్యులచేత వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి లేదు. పది మానికల బియ్యం యిచ్చి మంత్రసాని మంగమ్మచేత పురుళ్ళుపోయించుకోవాల్సిన దుర్గతిలేదు. పంచాయతీ సమితి వారి పుణ్యాన, ఊళ్ళో షావుకార్ల రాజకీయ నాయకుల ధర్మాన– ఒక హెల్తు సెంటరు, మెటర్నిటీ హాస్పిటలు ఏర్పాటు చేయబడి, ఉచిత వైద్య సౌకర్యాలు వేసవికాలంలో మంచితీర్థంవలె లభిస్తున్నాయి. పంచాయితీవారు రేడియో, తగినన్ని స్పీకర్లు ముఖ్యమైన వీధుల మలుపులలో అమర్చి –

సంగీత, సాహిత్య, వినోద కార్యక్రమాలతో పాటు దేశంలోను, విదేశాలలోను ఏం జరుగుతుందో వినిపిస్తున్నారు. ఇలాంటివే ప్రణాళికాబద్ధమైన మార్పులు ఎన్నో మా ఊళ్ళో వచ్చాయి. దేశానికి గ్రామసౌభాగ్యం వెన్నెముకలాంటిదని వేరే చెప్పనక్కర్లేదు.

మధ్యాహ్నం పన్నెండుగంటలకు భోజనం ముగించి మా బాబాయిగారింటికి వెళ్ళాను. కొంచెంసేపు మేను వాల్చి నిద్రాదేవిని ఉపాసన చేద్దామని ఏదో పాత వారపత్రిక పుచ్చుకుని పరుపుమీద పొర్లిగింతలు పెట్టసాగాను. అనుకోకుండానే నిద్రాదేవత రెండు చేతులు బార్లాచాచి ఆహ్వానించింది. కనురెప్పలు బరువుగా చేతులు కలిపాయి. కాని కొన్ని నిమిషాలలో కొంతసేపే !

కెవ్వుమని ఓ పిల్లవాడి కేక వినిపించింది. ఉలిక్కిపడి లేచాను.

ఆ పిల్లవాడి కేక, వెంటనే రాగంతోకి ఆరున్నర శ్రుతి అందుకుంది.

వెంటనే వీధిలోకి పరుగెత్తాను.

నలుగురు ప్రోగైనారు. ఒక తల్లి, తన మూడున్నరేళ్ళ కొడుకును చింత బరికెతో చావబాదుతూ ఎలిమెంటరీ స్కూలుకు తీసుకువెడుతున్నది. ఆ కుర్రవాడు గొంతు చిల్లులు పడేట్టు ఏడుస్తూ, ఎర్రటి కంకర రోడ్డుమీద దొర్లుతున్నాడు.

బళ్ళోకి పోనని సైగలుచేస్తూ ఆ మహాతల్లి దయాదాక్షిణ్యాలను మూటగట్టి పొయ్యిగడ్డపై పెట్టి, గరపనేలపై తుమ్మకంప లాగినట్టు బరాబరా లాక్కుపోతున్నది స్కూలుకు.

నేను అమితంగా ఆశ్చర్యపడ్డాను. ఆ తల్లి చదువుకున్నట్టు లేదు. ఆమె ఆకారాన్ని చూసి నిత్య దారిద్ర్యంలో నిలువెత్తు మునిగివున్నట్టు గ్రహించాను. ఆ కుర్రకుంక బక్కచిక్కి తల్లిదండ్రుల ఆర్థిక దుస్థితికి ప్రతీకగా కనబడుతున్నాడు. మూపొస్తులూ అన్నం తింటున్నాడో లేదో! సరిగ్గా మాటలు కూడా వచ్చినట్టు లేదు. వాడిని బడికి పంపించాలని తల్లికెంత ఆదుర్దా! కాలం ఎంత మారింది? పిల్లల చదువులపట్ల పల్లెటూళ్ళలో కూడా ఇంత శ్రద్ధాసక్తులు పెరిగాయా? అనుకున్నాను.

మా బాబాయిగారింటి ప్రక్కన వుంది ఎలిమెంటరీ స్కూలు. నిద్రాదేవి అడ్రసు చెప్పకుండా తుర్రుమనగా — ఆ స్కూలు ఎట్లావుందో చూద్దామని వెళ్ళాను.

నా చిన్నతనంలో సూర్యచంద్రుల కేవిధమైన ఆటంకమూ లేకుండావుండే తాటాకుల స్కూలు ఇప్పుడు చక్కని పక్కా బిల్డింగ్‌లో ఉంది. దానిముందు కనులకింపైన గార్డెనూ, మధ్యలో జెండా స్తంభమూ, పరికరాలతో నింపిన ఆటస్థలమూ చూడడానికెంతో ముచ్చటగా వుంది.

నన్ను ముందు గేటు దగ్గర చూసి హెడ్‌మాస్టరుగారు ఎదురొస్తూ వచ్చాడు. అతను మీసకట్టు తీర్చిదిద్దిన యువకుడే.

ఇదివరకు మా పొలాలలో కూలీగా పనిజేసే జక్రయ్య కొడుకే అతను.

"మా స్కూలు చూద్దురుగాని రండి!" అంటూ ఆహ్వానించాడతను.

నేనూ స్కూలంతా తిరిగిచూశాను, క్లాసులలో పిల్లలనుకూడా చూశాను. నాకు విపరీతమైన ఆశ్చర్యాన్ని కలిగించిన విషయమేమిటంటే స్కూలు నిండా పిల్లలున్నారు. అందులో ఓ పది పదిహేను మంది పిల్లలు మూడు నాలుగేళ్ళ ప్రాయమైనా లేనివాళ్ళు. అంటుకుపోయిన డొక్కలలో మోకాళ్లు ముడుచుకొని, పాలిపోయిన మొహాలతో, తేలిపోయిన కళ్ళతో - దేనికోసమో ఆసక్తిగా ఎదురుచూస్తూ కూర్చున్నారు. నిజంగా వాళ్ళకి చదువుమీద మక్కువ కలిగే స్కూలుకు వచ్చారా ?

"మీరు మూడు నాలుగేళ్ళ వయస్సులోవున్న పిల్లలను కూడా స్కూలులో చేర్చుకుంటున్నారా ? వయస్సు పరిమితిని గురించి నిబంధనలు లేవా ?" అన్నాను నేను.

నా అమాయకత్వానికి ఆ హెడ్ మాష్టరు మృదువుగా చిరునవ్వు నవ్వాడు.

"కొన్ని పరిస్థితులవల్ల కొంతమంది పిల్లలు వయస్సు పరిమితి వచ్చేవరకు ఇలా క్లాసులలో కూర్చుంటూనే వుంటారు.

నాకు మింగుడు పడలేదు.

"మరి పై అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు వీళ్ళని గురించి అడగరూ!" అన్నాను నేను.

ఆ రోజు వీళ్ళని రాసుకోం. హాజరుపట్టీలో గైరుహాజరు క్రింద చూపెడతాం, ఈ బాపతు పిల్లల్ని. వాళ్ళకి సరిపడే వయస్సు వచ్చేవరకు మా రికార్డులలో వాళ్ళు ఏటా పరీక్ష తప్పుతున్నట్టుగానే వ్రాసుకుంటాం." అన్నాడు హెడ్ మాష్టరు చిరునవ్వును దోరగా దొర్లిస్తూ.

ఆ సమయంలోనే గంట మ్రోగింది.

"ఏమిటా గంట?" అన్నాను నేను.

"మధ్యాహ్నపు భోజనాలకి "మిడ్ - డే మీల్స్ స్కీము" క్రింద మేం రోజూ విద్యార్థులకు ఉచితంగా భోజనాలు పెడతాం" అన్నాడు హెడ్ మాష్టర్.

పిల్లలందరూ మధ్యాహ్నపు ఎండలాంటి ఉత్సాహంతో మధ్యాహ్నపు భోజనాల గదికేసి పరిగెత్తారు.

ఆకలికి వయస్సుతో నిమిత్తమేముంది!

పాఠశాలలు ఈ విధంగా కూడా పిల్లలను ఆకర్షిస్తున్నాయన్నమాట!

మా వూళ్ళో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని. అభ్యుదయాన్ని తలుచుకోగానే నా సంతోషమంతా నీటిలో పడ్డ ఉప్పు గడ్డ అయింది.